కర్నూలు | నంద్యాల
వార్త
2 జూలై 2025 బుధవారం పేజీలు 4

## శ్రీశైలం రెండు కేంద్రాల్లో.. ఉత్పత్తి విధ్యుత్



**శ్రీశైలంప్రాజెక్టు, జులై01, ప్రబాతవార్త :**
శ్రీశైలం జలాశయంకు వరద నీరు వచ్చిచేరుతుండడంతో కుడి,ఎడమ రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో జెన్-కో అధికారులు ఉత్పత్తిని చేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే గడిచిన ఇరవైనాలుగు గంటల్లో ఏపి విధ్యుత్ కేంద్రంలో 6.068 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి,తెలంగాణా విధ్యుత్ కేంద్రంలో 9.504 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని గావించారు.అనంతరం రెండు కేంద్రాల ద్వారా 30,092 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జలాశయాల నుండి వరద నీరు వచ్చిచేరు తుండడంతో జలశయం కలకళను సంతరించు కుంటుంది..ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల గుండా మంగళవారం ఉదయం సమయంలో 74,029 క్యూసెక్కుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 26,072 క్యూసెక్కుల నీరు మొత్తం 1,00,101 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది.ఈ క్రమంలోనే మంగళవారంనాటికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం ఉదయం 6గంటల సమయానికి 874.30 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 160.5282 టియంసిలుగా నమొదు అయింది.రిజర్వయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 885.00 అడుగులు,నీటినిల్వ సామర్థ్యం 215.8070 టియంసిలుగా ఉంటుంది.

## వికలాంగ ఉద్యోగికి డ్యూటీల మినహాయింపుపై నిర్లక్ష్యం..!

**కర్నూల్ హాస్పిటల్ జూలై 1 ప్రభాతవార్త**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో హెడ్ నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక హెడ్ నర్స్ శారీరక వైకల్యం (డిసెబిలిటీ)తో బాధపడుతూ, పాదాల్లో మధ్యభాగంలో ఆర్థరైటిస్ వంటి స్థితితో గత కొంతకాలంగా బాధపడుతున్నారు. 2016లో అమలులోకి వచ్చినవికలాంగుల హక్కుల చట్టం" ప్రకారం, ఈవిధమైన శారీరక పరిమితులున్న ఉద్యోగులకు రాత్రి మరియు సాయంత్రపు షిఫ్ట్‌ల నుండి మినహాయింపు కల్పించాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా విజయవాడ డిజెబిలిటీ వెల్ఫేర్ డైరెక్టర్, జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్, నర్సింగ్ విభాగం నుంచి పూర్వంలోనే ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తర్వుల మేరకు ఆ హెడ్‌నర్స్‌కు రాత్రి షిఫ్ట్ మినహాయింపుతో ఉదయం షిఫ్టులో మాత్రమే విధులు కేటాయించబడ్డాయి. అయితే ఇటీవల నర్సింగ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన అధికారిణి, పూర్వపు ఉత్తర్వులను పట్టించుకోకుండా ఆ హెడ్ నర్స్ కు మళ్లీ జూలై 1 నుండి రాత్రి డ్యూటీకి కేటాయించాలన్నట్లు ఆదేశించారని బాధితురాలు వాపోయారు. ఆమె సమర్పించిన డాక్యుమెంట్లు, గత ఉత్తర్వులు చూపించినా వినిపించుకోకపోవడం, మానసికంగా తీవ్ర ఆవేదనకు గురిచేస్తోందని ఆ హెడ్‌నర్స్ తెలిపారు. వికలాంగ ఉద్యోగుల హక్కులను ఖాతరు చేయకపోవడం, ప్రభుత్వ నిబంధనలను విస్మరించడం, ఒక మహిళా ఉద్యోగిని మానసికంగా ఒత్తిడికి గురిచేసేలా వ్యవహరించడం గమనార్హం. అంతేకాకుండా రోస్టర్ లో ఇంకా కొందరు అనారోగ్యంతో క్యాన్సర్ తో సమస్యతో బాధపడుతున్న వారికి కూడా రోస్టర్ చేశారు. ఈ పరిస్థితులన్నింటిని దృష్టిలో ఉంచుకొని, జిల్లా కలెక్టర్ తక్షణం స్పందించి, ఆ హెడ్ నర్స్ కు ఉదయం షిఫ్ట్‌లో విధులు కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వైద్య శాఖలో మానవతా దృక్పథంతో నిబంధనలు అమలవ్వాలని, పౌర హక్కుల పరిరక్షణకు అధికారులు ముందు వస్తారని ఆ హెడ్ నర్స్ ఆశాభావం వ్యక్తం చేశారు.




# నల్లమలలో పెద్దపులి సంతతిపై.. నిశబ్దం..!?

- మూడు నెలల పాటు అడవిలోకి అనుమతులు నిషేదం
- దేశంలోనే పెద్దపులుల సంరక్షణ నిలయంగా ఆత్మకూరు
- ఎన్‌టిసిఎ పెద్దపులుల సంతతి, సంరక్షణపై ప్రత్యేక చొరవ
- నల్లమలలో వివిధ ప్రమాదాలలో పెద్దపులులు ఎందుకు మృత్యుఘోష పడుతున్నాయి
- నల్లమలలో పెద్దపులి సంతతిపై ప్రత్యేక కథనం..



**నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వు పారెస్టు పరిధిలో నల్లమల అడవులో పెద్దపులుల సంరక్షణ పులుల సంతతి పెరుగుతుందా లేక వాటిని మనుగడ ఏవిదంగా ఉంది. అవి ఏకాలంలో సంతతి పెంచుకుంటాయి వాటి కళాయిక ఎప్పటి నుంచి ఎప్పటిదాక జరుగుతుందనే విషయాలపై పాఠకులకు ప్రత్యేక కథనం అందించనుంది.. ఈనెల ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా పులుల సంతతి పై అటవీశాఖ అధికారులు దేశ వ్యాప్తంగా వారోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా దేశంలోనే పెద్దపులుల అభయారన్యంగా ప్రసిద్దిగాంచిన నల్లమల అడవిలో పులుల సంతతి వాటి కలయికపై మూడు నెలల పాటు జనసంచారం లేకుండా అటవీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని పెద్దపులులకు నిశబ్దం ఉండే విదంగా సంరక్షణ కొనసాగిస్తున్నారు.**

**ఆత్మకూరు, జూలై01, ప్రభాతవార్త:**
కొన్ని పెద్దపులుల వయస్సు మీద పడడంతో ఒకవైపు ఆనారోగ్యంతో మృత్యువాత పడుతున్నప్పటికి మరోవైపు వాటి సంతతి పెంచే విదంగా అటవీశాఖ అధికారులు అన్ని చర్యలు చేపడుతున్నారు. ఈ నేపధ్యంలోనే నల్లమల పెద్దపులుల అభయారణ్యంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్, టైగర్ రిజర్వు పరిధిలో దాదాపుగా 60కిపైగా పెద్దపులులు, కూన పిల్లలు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గణంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ పెద్దపులుల దినోత్సవం రోజు దేశ ప్రధాని నరేంద్రమోది పెద్దపులుల యొక్క గణంకాలను వివరిస్తారు. నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ దాదాపుగా 70కిపైగా పెద్దపులుల సంతతి పెరిగిన్నట్లు ఇటివలే కాలంలో అటవీశాఖ అధికారులు మీడియాకు చెప్పిన వివరాలు విదితమే.. నల్లమల అటవీ ప్రాంతంలో పెద్దపులుల సంతతి అధికంగా పెరుగుతుందని వాటి సంరక్షణ, మనుగడపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పెరిగిందనే విషయాలు జాతీయ స్థాయికి చేరినట్లు మరో సమాచారం. మగపులి, ఆడపులి ఏ కాలంలో వాటి సంతతిని పెంచు కుంటాయి... వర్షాకాలం ప్రారంభమైన జూలై నెల నుంచి సెప్టెంబర్ చివరి వరకు పెద్దపులుల సంతతి నల్లమలలో కలయిక జరుపుకుంటాయని అటవీశాక అధికారులు ముందస్తుగానే జనసంచారం లేకుండా పులి సంరక్షణ కోసం ప్రత్యేక శ్రద్ద వహిస్తారు. ఈ మూడు నెలల పాటు చలి, వేడిగా ఉన్న ప్రదేశంలో ఒక ఆడ పులి, మగ పులి కలసి వాటి కలయికను కలుపుకోవడం జరుగుతుంది. ఇది అరుదైన ప్రదేశాలలో విటిని సంబోదించుకుంటాయి. ఒక ఆడపులి గర్బం దాల్చిందంటే దాదాపు 2నుంచి 4 పులుల వరకు జన్మనిస్తుంది. పెద్దపులి సంరక్షణపై అటవీశాఖ అధికారులు ఎక్కడే కూడా నిర్లక్ష్యం చేయకుండా వాటి యోక్క ఉనికిని గుర్తించే విదంగా విధులు నిర్వహిస్తారు. జన్మనిచ్చిన కూనపిల్లల సంరక్షణ చేసే కాల పరిమితి ఈ ఆడపులి దాని జీవిత కాలం 20సంవత్సరాలకు పైగా జీవిస్తుంది. ఇది కేవలం 1నుంచి 3సార్లు మాత్రమే తమ పిల్లలకు జన్మనిస్తుంది. ఒకసారి మగపులి, ఆడపులితో కలయిక జరిగిందంటే అది మళ్లీ ఆ మగ పులి వైపు తిరిగి

• వివరాలు 2లో

## గోనెగండ్లలో మోస్తారు వర్షం..!



**గోనెగండ్ల, జూలై. 1, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన గోనెగండ్లలతో పాటు గాజులదిన్నె, హెచ్ కైరవాడి, అలువాల, కులుమాల, ఐరన్‌బండ గ్రామాలలో మంగళవారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం కురిసింది.దీంతో వీదులు జలమయం అయ్యాయి. గోనెగండ్ల పలు వీదులలో వర్షం నీరు పారడంతో జనంకు వేడిమి నుంచి కొంత ఉపశమనం కలిగింది.మంగళవారం సాయంత్రం కురిసిన వర్షం జనంకు కొంత ఊరటనిచ్చింది.కొంత మేర భూమి చల్లబడిందని ప్రజలు తెలుపుతున్నారు.రెండు మూడు రోజులు వాతావరణం చల్లగా ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు.దిగువ ప్రాంతంలోని ఇండ్లలోకి వర్షంపు నీరు వచ్చి చేరింది.



## హౌసింగ్ కార్యాలయానికి గ్రహణం..!

: కార్యాలయం ఉన్నా.. అధికారులు ఉండరు
: ప్రభుత్వ నిధులు వృధా..?
: బోసిపోతున్న కార్యాలయం



**చిప్పగిరి, జూలై, 01, ప్రభాతవార్త :**
ఆలూరు నియోజకవర్గం లోనిమండల కేంద్రమైన చిప్పగిరిలో హౌసింగ్ సొంత కార్యాలయం లక్షలు రూపాయలు వెచ్చించి నిర్మించి ఉంచితే హౌసింగ్‌అధికారులు ఈ కార్యాలయంలో విధులు నిర్వహించక సంవత్సరాల తరబడి గ్రహణం పట్టిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. హౌసింగ్ నిర్మాణాల విషయంలో , బిల్లుల విషయంలో, తదితర హౌసింగ్ సమస్యల సమాచారం కోసం చుట్టుముట్టు గ్రామాల నుండి మండల కేంద్రమైన చిప్పగిరిలో హౌసింగ్ కార్యాలయం ఉంది అని అక్కడికి వెళితే ఎవరూ ఉండక పేరుకు మాత్రమే హౌసింగ్ కార్యాలయము అని పేరు ఉండి, ఆ శాఖ అధికారులు మాత్రం వేరే కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్న సంఘటన నిబంధనలకు విరుద్ధంగా, ఉన్నతాధికారుల ఆదేశాలకు విరుద్ధంగా జరుగుతున్న వైనం మండల కేంద్రమైన చిప్పగిరి లో చోటుచేసుకుంది. సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొందరు శాఖల అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే హౌసింగ్ కార్యాలయానికి సొంత భవనం లేనప్పుడు సొంత భవనం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి హౌసింగ్ సొంత కార్యాలయ భవనాన్ని నిర్మించి అధికారులు విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసి ప్రారంభిస్తే, అధికారులు మాత్రం కార్యాలయానికి జాడలేదు. ఏమిటి హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు ఉండడం లేదని ఆయా గ్రామాల్లో నుండి వచ్చిన ప్రజలు సంబంధిత ఏఇ ని గాని, వర్క్ ఇన్స్పెక్టర్ ని గాని అడిగితే, కార్యాలయంలో బండలు సరిగా లేవు అందువల్ల ఎంపీడీవో కార్యాలయంలో కానీ పంచాయతీ కార్యాలయంలో కానీ ఉంటున్నట్లు తెలిపారు. సొంత భవనాన్ని మరమ్మతులు చేసుకొని ఉంటే అధికారులు దగ్గరికి హౌసింగ్ లబ్ధిదారులు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకునుటకు వీలుగా ఉంటుంది. కానీ అధికారులకు ఉన్నతాధికారులకు విషయం తెలుసా తెలియదా అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన హౌసింగ్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు విధులు నిర్వహించే విధంగా పై శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని లబ్ధిదారులతో పాటు ,మండల ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ ప్రజలకు అనుకూలంగా కార్యాలయాల నిర్మాణాలను చేపట్టి ప్రజలకు అన్ని రకాల సేవలు అందించాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుంటే, లక్షలు లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు అధికారులు ఉపయోగించకుండా నిరుపయోగ కరంగా ఉంచి చివరకు అవి ధ్వంసమై కూలిపోయే పరిస్థితికి సంబంధిత అధికారులు తీసుకువస్తున్నారని ఇప్పటికైనా హౌసింగ్ మండల స్థాయి అధికారులు నిర్లక్షయం వీడి సొంత హౌసింగ్ భవనంలో విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి హౌసింగ్ సేవలు చేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## ఘరానా మోసం..!

: గోల్డ్‌లోన్ ఫైనాన్స్ నిర్వాహకం

**కర్నూలు, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తాకట్టులోని బంగారాన్ని ఖాతాదారులకు రూ. 8లక్షల 79 వేలకు విక్రయించి బంగారు వ్యాపారస్తులను మోసం చేసింది నగరంలోని ప్రముఖ గోల్డలోన్ సంస్థ. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నగరంలోని మనిసిపల్ కార్యాలయం వద్ద ఉన్న ముత్తూట్ గోల్డ్ ఫైనాన్స్ తాకట్టులో సీజ్ అయిన బంగారాన్ని గోల్డ్ వ్యాపారునికి విక్రయించింది. అయితే దానిని వారు పరిశీలించగా నకిలీదని తేలింది. అందులో కేవలం 28 శాతం మాత్రమే ఉందిని తేలిసింది. దానిని రూ.8,79,000-00( ఎనిమిది లక్షల డెబ్బయ్ రూపాలయకు విక్రయించింది.). బాధితుడైన బంగారు వ్యాపరస్తుడు రాజేష్ మోసాన్ని గ్రహించి 4వ పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. తనకు న్యాయం చేయాలని పోలీసులన కోరినట్టు బాధితుడు వివరించాడు.

# ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి..

: రాష్ట్ర మంత్రి టి.జి భరత్



**కర్నూల్ హాస్పిటల్ జూలై 1 ప్రభాతవార్త :**
ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఆయన కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన ముఖ్య సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై మంత్రి టి.జి భరత్ వారికి దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేశామన్నారు. ప్రజలకు మంచి చేయడం ఒక భాగమైతే.. చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడం మరొక భాగమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ వార్డుల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక పింఛన్ పెంచి ఇచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, అన్నా క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని, ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఈ కంపెనీల వల్ల రాబోయే రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇక కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాను అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వార్డుల్లో 250కిపైగా విద్యుత్ పోల్స్ మార్చినట్లు చెప్పారు. ఒకదాని తర్వాత మరొక సమస్య పరిష్కరిస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం స్థిరంగా కొనసాగితే దేశంలోనే మన రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో నిలుస్తుందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ క్యాడర్ మొత్తం ఇప్పటి నుండి ఈ కార్యక్రమాన్ని ప్రతి రోజూ చేయాలన్నారు. నాయకుల పనితీరును బట్టి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీట్లు ఇచ్చే విషయంలో పరిగణలోకి తీసుకోవడం జరుగుతందన్నారు. కష్టపడే వారికి పార్టీలో గౌరవం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు ముంతాజ్, సంజీవలక్ష్మి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైరాశ్యంలో.. నైరుతి..!

- మభ్యపెడుతున్న మబ్బులు..
- వర్షాభావంతో ముందుకు సాగని ఖరీఫ్ పంటలు..
- అంతుచిక్కని వాతావరణంతో అన్నదాతలు బెంబేలు..



**"ఖరీఫ్ ఆరంభంలోనే రైతన్నకు కష్టాల సాగు మొదలైంది.. మృగశిర కార్తె రాగానే వరుణుడు మురిపించాడు.. నిత్యం కారు మబ్బులు కమ్ముకుంటున్నా కూడా చినుకు పడలేదు..అంతేకాక కురిసిన కాస్తా వానకు రైతన్న సాగుకు సిద్ధమయ్యాడు..వేసిన విత్తనాలు చినుకుకోసం వేచి చూస్తున్నాయి.. నైరుతి ప్రారంభంలోనే మొహం చాటేయడంతో ఖరీఫ్‌పై రైతన్నల ఆశలు సన్నగిల్లుతున్నాయి.. ఖరీఫ్ పంటలకు కీలకమైన నైరుతి రుతుపవనాలు నైరాశ్యాన్ని మిగిల్చేలా ఉన్నాయి.. ఆకాశం మేఘావృత్తమవుతున్నా చినుకు రాలడం గగనమైపోయింది.. దుక్కులు, విత్తనాలు, ఎరువులతో సిద్ధంగా ఉన్నా పదును లేక రైతులు దిక్కులు చూస్తున్నారు..జిల్లాలో 9 లక్షల హెక్టార్ల భారీ విస్తీర్ణంలో వర్షాధారంగా మెట్ట పంటలు సాగులోకి రావడం కష్టంగా తయారైంది"..**

**కోసిగి, జూలై 1, ప్రభాతవార్త :**
ఖరీఫ్ ప్రారంభమై నెల రోజులు అయినా వరుణ దేవుడు కరుణించక పోవడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను తలుచుకుని వాన రాక కోసం రైతు చేయని ప్రయత్నం లేదు.. మొక్కని దేవుడు లేడు.. వర్షం కోసం కొన్ని గ్రామాల రైతులు భజనలు చేస్తుండగా, మరి కొందరు కాడెద్దులతో వచ్చి తుంగభద్ర నదిలో నీటిని తీసుకెళ్లి గ్రామాలలోని దేవుని విగ్రహాలకు జల స్నానం చేయిస్తున్నారు.. అన్ని చేస్తున్న వర్షం జాడ మాత్రం కనిపించడం లేదు.. నిత్యం రైతన్న ఆకాశం వైపు చూడడం అలవాటైంది.. తొలకరి తొలుత ఊరించడంతో రైతన్న అరక చకచక కదిలింది.. దీంతో కొంత మంది రైతులు తొలకరి కురిసిన వానకి విత్తు విత్తుకోగా మరి కొందరు మలి విత్తు కోసం ఎదురు చూస్తుండగా వరుణుడు మాత్రం కనికరించడం లేదు.. ఇక పోతే ఖరీఫ్ ప్రారంభంలో అంటే జూన్ నెల 18వ తేదిన 40.8 మి.మీ వర్షపాతం నమోదు అయి ఖరీఫ్‌పై ఆశలు రేకెత్తించాయి.. అయితే ఆ ఆశలు చాలా రోజులు నిలువలేదు.. రోజులు గడిచే కొద్ది వరుణుడి జాడ కానరాక అన్నదాత బెంబేలెత్తి పోతున్నాడు..ముఖ్యంగా జిల్లాలో ఖరీఫ్ పంటల సాగుకు నైరుతి రుతుపవనాల ప్రభావంతో కురిసే వర్షాలే కీలకం.. జూన్ నెల నుండి సెప్టెంబరు వరకు నైరుతి వల్ల వర్షాలు కురువాలి.. అంటే ఈ నాలుగు నెలల కాలంలో సాధారణ వర్షపాతం సగటున 338.4 మి.మీ పడితే పంటలు పండటానికి అవకాశం ఉంటుంది.. నైరుతి రుతుపవనాలు జూన్ మొదటి వారంలో జిల్లాలోకి ప్రవేశించాయి.. కానీ నైరుతి విస్తరించిన తరువాత ఒక్క పదును వర్షం కూడా పడకపోవడం విశేషం..అయితే మే నెల చివర్లో కురిసిన వానకు రైతుల్లో ఆశ మొదలైంది.. అలాగే జూన్ 4వ తేదిన 12 మి.మీ అలాగే 18న 40.8 మి.మీ. వర్షం కురిసి జూన్ నెలలో 83.3 మి.మీ వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయాధికారులు తెలుపుతుండడంతో రైతుల్లో కాస్తా ఆశ ప్రారంభమైంది. కానీ జూన్ నెలకు సంబందించి సాధారణ వర్షపాతం 93.3 మి.మీ పడాల్సి ఉంది..కానీ కేవలం 83.3 మీ.మీ వర్షం అరకొరగా పడడంతో వర్షపాతం తక్కువగా కురిసింది..ఇక జూన్ నెలలో ఒక్క కోసిగి మండలంలోనే దాదాపు 15వేల హెక్టార్ల విస్తీర్ణంలో పంటలు సాగులోకి రావాల్సి ఉండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.. పంటల సాగుకు జూలై నెలాఖరు వరకు సమయం ఉందని అధికారులు ప్రకటిస్తున్నా విత్తుకునేందుకు ఇదే మంచి సమయమని రైతులు భావిస్తున్నారు.. మరి కొంతమంది సమయం ఉన్నా అంతుచిక్కని వాతావరణం నెలకొనడంతో రైతుల్లో కలవరం కనిపిస్తోంది.. ఆకాశం మేఘావృత్తమై వర్షం పడుతుందనే ఆశ కనిపిస్తున్నా 20 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తున్న గాలులకు చెల్లాచెదురై రైతుల గుండెల్లో గుబులు రేపుతున్నాయి.. గతేడాది మాదిరి...

• వివరాలు 2లో

## పోక్సో కేసులో.. ముద్దాయికి జైలు శిక్ష..!

: 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష, రూ. 25 వేలు జరిమాన.
: మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడిన ఘటనలో శిక్ష ఖరారు..



**కర్నూల్ జూలై 1 ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా స్పెషల్ ఫోక్సో కోర్టు తీర్పు వెలువరింపు... గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం .కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షల కై గట్టి చర్యలు చేపట్టారు. జరిగిన విషయం...నిందితుడు షేక్ చాంద్ బాషా (21 సం.రాలు) , అమరావతి నగర్, ఆదోని పట్టణం, కర్నూలు జిల్లాకు చెందినవాడు. కూలీ పని చేస్తూ జీవనం సాగించేవాడు . నిందితుడు షేక్ చాంద్ భాషా ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి ఒక మైనర్ బాలిక పట్ల అఘాయిత్యం కు పాల్పడ్డాడు. కర్నూలు జిల్లా , పత్తికొండ పట్టణం కు చెందిన మైనర్ బాలిక తల్లి బోయ లక్ష్మీ ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7 వ తేదీన పత్తికొండ యుపిస్ పోలీసు స్టేషన్ లో పోక్సో యాక్ట్ 2012 నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టారు. అప్పటి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి గారు దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించి , నేరం రుజువు కావడంతో కర్నూలు జిల్లా స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి శ్రీ ఇ.రాజేంద్రబాబు గారు నిందితుడు షేక్ చాంద్ భాషా కు 20 సంవత్స రాల కఠిన కారాగార జైలు శిక్ష , రూ. 25 వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టని యెడల 6 నెలలు జైలు శిక్ష పొడగిస్తారని తెలిపారు. తక్కువ కాల వ్యవధిలోనే ఈ కేసులో ట్రైల్‌ను పూర్తిచేసి సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టుటకు కృషి చేసిన పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య ను, పత్తికొండ యుపిఎస్ సిఐ జయన్నలను ఎస్పీ గారు అభినందించారు. ఈ కేసులో క్రియాశీలంగా వ్యవహరించి ముద్దాయికి శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పి.పి సి . వి శ్రీనివాసులు, దర్యాప్తు అధికారి డోన్ డిఎస్పీ వై. శ్రీనివాస రెడ్డి , పత్తికొండ కోర్టు కానిస్టేబుల్స్ పి.ఎమ్. డి హానీఫ్ లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించారు.మహిళలు, చిన్న పిల్లల పట్ల లైంగిక వేధింపులు, అఘాయిత్యాలకు పాల్పడే వారికి కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు.

# ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం మహాభాగ్యం..!

: దేవుడుతో సమానంగా పూజించే వారే వైద్యులు : ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ జిఎండి.ఫయాజ్

: ఆత్మకూరు ప్రాంతంలో మైనార్టీ కుటుంబంలో వైద్య వృత్తి : తండ్రికి తగ్గ తనయుడుగా అంటూ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో సేవలు





**ఆత్మకూరు, జూలై01, ప్రభాతవార్త:**
మానవ జీవనంలో ప్రాణం ప్రతి మనిషికి ఎంతో విలువైంది. దేవుడితో సమానంగా బావించే మానవుడు ఒక వైద్యుడే అని చెప్పవచ్చు. ప్రజలకు ఎన్నో సేవలు అందించి ఆరోగ్యశాఖలో వైద్య వృత్తిలో ప్రాణాలతో కొట్టిమిట్టాడుతున్న ప్రతి మానవునికి ప్రాణం పోయోలనే తపనతో వైద్యసేవలు అందించడం ఆరోగ్యమే మహాబాగ్యం అంటూ నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో టిడిపి మైనార్టీ జిల్లా అదికార ప్రతినిధి కలిముల్లా కుమారుడు డాక్టర్ జిఎండి ఫయాజ్ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎన్నో సేవలు అందించి జిల్లా వైద్యాధికారులతో ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్బంగా ప్రభాతవార్తతో ప్రత్యేకించి మాట్లాడారు.. నల్లమల అటవీ ప్రాంతంలో కుటుంబం ప్రోత్సాహంతో వైద్య వృత్తిలో మెడికల్ ర్యాంకు సాధించి డాక్టర్గా ఉంటూ నేటికి ప్రజల ఆరోగ్య స్థితిగతులపై ముందుకు వెళ్లడం జరుగుతుంది. మైనార్టీ కుటుంబంలో ఉంటూ అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే వృత్తి వైద్య వృత్తి అన్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం సందర్బంగా ప్రజలకు నియోజకవర్గంలో ఉన్న సినియర్ వైద్యులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సేవకు అంకితమైన వైద్యులు జిఎండి.ఫయాజ్ జీవితాని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోని ప్రతి ఒక్కరు వైద్యవృత్తిలో ప్రజా ఆరోగ్యం కోసం పాటుపడే విదంగా ముందుకు వెళ్లాలని పలువురు పట్టణ ప్రజలు హర్శం వ్యక్తం చేశారు.

# మండలంలోని అప్‌గ్రేడ్ పాఠశాలలను తనిఖీచేసిన డిఈఓ



**వెలుగోడు, జూలై 1 , ప్రభాతవార్తః**
మండలంలో అప్‌గ్రేడ్ పదవతరగతి వరకు అయిన మాదవరం, మోత్కూరు. అబ్దులాపురం, గుంతకందాలతో పాటు వెలుగోడు, వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం డిఈఓ జనార్ధన్‌రెడ్డి సందర్శించి అక్కడున్న వసతుల గురించి అయా ప్రధాన ఉపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో ప్రాథమికోన్నత పాఠశాలల నుండి పదవ తరగతి వరకు అప్‌గ్రేడ్ అయిన పాఠశాలలు ఉన్నందుకు వివిధ గ్రామాల నుండి వేలుగోడు, వేల్పనూరు పాఠశాలలకు వచ్చి చదువుతున్న విద్యార్థులను వారి వారి గ్రామాల పాఠశాలలకు వెళ్లెలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను అదేశించారు. వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కెవి రమణాచారి, ఉపాధ్యాయులతో సమావేశమయి వివిధ అంశాలపై చర్చించారు. అదేవిధంగా వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలపై గత జిల్లా పరిషత్ సమావేశంలో వెలుగోడు జడ్పీటిసి అమీరున్ బీ, జడ్పీ కో అప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్‌లు సభ దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగానే ఆయన బిల్డింగ్‌కు సంబంధించిన మెట్లను పరిశీలించి మెట్లు అసౌకర్యంగా ఉనా న్నయని వాటిని తొలగించి సౌకర య్యవంతమైన మెట్ల ఏర్పాట్లకు పాఠశాలలో మౌలిక వసతులకు సంబంధించిన ఎస్టీమెట్ తయారుచేసి పంపాలని పాఠశాల హెచ్‌ఎం మాలిక్ ఖాన్‌కు అదేశించారు. ఈయన వెంట ఎంఈఓలు బ్రహ్మం నాయక్, నాగ బ్రహ్మం, ఎమ్మార్సీ సిబ్బంది వకీల్, అహమ్మద్ భాస్కర్ గౌడ్ తదితరులున్నారు.

# నల్లమలలో పెద్దపులి సంతతిపై.. నిశబ్దం..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** చూడదని అటవీశాఖలో ఎంతో మంది అధికారులు చర్చించుకోవడం విశేషం. వీటి యెక్క కలయిక 6 సంవత్సరాల నుంచి 8 సంవత్సరాల వరకు ఉంటుంది. వీటియెక్క కలయిక ప్రదేశం వేడి, చల్లగా ఉండేచోట ఈ ప్రదేశాలను ముందస్తుగానే పసిగడతాయి. ఎన్‌టిసిప అధికారులు పెద్దపులుల సంతతి ప్రతి సంవత్సరం జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాలలో అంచనాలు వేసుకుంటారు. ప్రతి సంవత్సరం పెద్దపులుల సంరక్షణ కోసం లక్షల నిధులు... నల్లమల అటవీ ప్రాంతంలో ప్రతి సంవత్సరం పెద్దపులుల సంరక్షణ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల నిధులను కేటాయింపు చేయడం జరుగుతుంది. ఈనేపథ్యంలోనే అడవిలో ఉండే పెద్దపులుల జనసంచారంలోకి రాకుండా వాటికి కావాల్సిన ఆహారం, నీటి వసతులు కల్పించే విదంగా అటవీశాక అధికారులు ప్రత్యేకంగా నీటి ట్యాంకర్ల ద్వారా వేసవికాలంలో వన్యప్రానుల దాహార్తీనీ తీర్చేందుకు దృష్టిసారిస్తారు. కేవలం పెద్దపులుల సంతతి కోసం అటవీశాఖ ఉన్నతాధికారులు అత్యదికంగా వీటిపైనే విధి నిర్వహణ కొనసాగుస్తునే ఉంటారు. జాతీయ జంతువుగా గుర్తింపు పొందిన పెద్దపులి నల్లమల అడవికే రారాజుగా ఉంటూ ప్రతి సంవత్సరం ఎదో ఒక చోట పెద్దపులులను మృతు ్యఘోష వెంటాడుతునే ఉంది. ఒకవైపు రోడ్డు ప్రమాదాలతో మరోవైపు ఆనారోగ్యాలతో అడవిలోనే పెద్దపులులు మృతి చెందిన సంఘనటలు ఎన్నో ఉన్నాయి. పెద్దపులుల సంరక్షణ చేయాల్సిన అధికారులు వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటి సంరక్షణ కోసం లక్షలు రూపాయాల నిధులు కేటాయించి ఖర్చు చేస్తారు. గత కొంత కాలం నుంచి ఆత్మకూరు వన్యప్రాని డివిజన్‌లో మృతి చెందిన ప్రదేశాలు గత సంవత్సరంలో ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంకు వెళ్లే రహదారిలో పెద్దపులి రోడ్డు అడ్డుగా వెళ్తూన్న విషయాని గమనించగా రోడ్డు ప్రమాదంలో ఓ పులి మృతి చెందింది. ఆత్మకూరు అటవీ డివిజన్‌లో గత సంవత్సరంలో ఉచ్చులో పడి ఓ పెద్దపులి మృతిచెందిన సంఘటన ఎన్నో ఉనా న్నయి. రోడ్డు ప్రమాదాలతో పాటు ఎన్నో పెద్దపులుల మృత్యుఘోష వినిపిస్తున్నప్పటికి నల్లమలలో వాటి సంతతిని పెంచే విదంగా ఎన్‌టిసిప బృందం నల్లమలలో పెద్దపులులపై ప్రత్యేక బృందాలుగా తిరిగి వాటి ఆవాసాలు సంతతి వివరాలను అటవీశాఖ సేకరించడం జరుగుతుంది.

# నైరాశ్యంలో.. నైరుతి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కూడా ఇదే పరిస్థితి పునరావృత్తమవుతుందనే ఆందోళన రైతుల్లో నెలకుంది.. అధిక ధరలకు అప్పులు చేసి రైతన్న విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసి పొలంలో విత్తుకోగా అదంతా మట్టి పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. వేసిన విత్తనాలు బయటకు తీసుకోలేక పోవడంతో దానిని కాపాడు కోవడానికి విత్తిన విత్తనాలపై బిందెలతో నీళ్లు చల్లుతూ అదనపు భారం అయినా రైతన్న భరిస్తున్నాడు.. వర్షం పడితే వేసిన విత్తనం మొలకెత్తుతుందన్న గంపెడు ఆశతో రైతన్నలున్నారు.. ఏది ఏమైనా జూలై నెలలో కూడా ఇదే పరిస్థితి నెలకొంటే రైతుల పరిస్థితి దయనీయంగా మారుతుంది..

# రసాయన ఎరువులతో నేల సారవంతం



**చాగలమర్రి, జూలై 1. ప్రభాతవార్త :**
రసాయన ఎరువులతోనే నేల సారవంతమవుతుందని మండల వ్యవసాయాధికరి రంగనేతాజీ పేర్కొన్నారు. మంగళవారం చాగలమర్రి మండలంలోని నగళ్లపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్బంగా మండల వ్యవసాయా ధికారి రంగనేతాజీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థి తుల్లో రైతులు మొక్కజొన్న పంట అధికంగా సాగు చేస్తున్నారన్నారు. మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఈకలుపు మొక్కలు పోషకాలు, నీరు, ఇతర వనరుల కోసం పంటతో పోటీపడతాయన్నారు. 35శాతం వరకు దిగుబడి నష్టాన్ని కలిగిస్తాయన్నారు. అట్రాజిన్, సిమజైన్ అనేవి మొక్కఒజన్నకు అత్యంత ప్రాచుర్యం పొందిన రెండు కలుపుసంహారకాలన్నారు. ఇవి విస్తృతమైన కలుపుమొక్కల ఆవిర్భావం, పెరుగుదలను తనిఖీ చేస్తాయన్నారు.600 లీటర్ల నీటిలో అట్రాజిన్, సిమజైన్‌ను 1.0-1.5కిలోలు హెక్టారుకు మందుగా పూయడం వల్ల కలుపు మొక్కలను సమర్థవంతంగా నియంత్రించవచ్చునన్నారు. సాధారణంగా రసాయన ఎరువులు, నేలలో పోషకాల కొరతను అధిగమించడానికి నేల సంతానోత్పత్తి, ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్వహించడానికి ఉపయోగిసా ్తరన్నారు. రసాయన ఎరువుల్లో చాలా తక్కువ భాగాన్ని మొక్కలు తీసుకుంటాయన్నారు. నేల పర్యావరణం, సమగ్రపోషకనిర్వహణ మట్టిలో సేంద్రీయ పదార్థం పెరుగుదలకు దారితీస్తుందన్నారు. ఇది సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుతుందనా న్నరు. ఈ సూక్ష్మజీవులు నేలలోని సేంద్రీయ పదార్థాల కుళ్లిపోవడానికి సహాయపడతాయన్నారు. దీనివల్ల నేలలో నత్రజని, భాస్వరం, పొటాష్, సల్ఫర్, జింక్, ఇనుము, మొదలైన అనేక పోషకాల లభ్యత మొక్కలకు పెరుగుతుందన్నారు. పోషకాలు, సేంద్రీయపదార్థాల లభ్యతను పెంచడం ద్వారా నేలయొక్క పర్యావరణం ఆరోగ్యంగా మారుతుందన్నారు. దీనికారణంగా నేలయొక్క నీటి శోషణ సామర్థ్యం పెరుగుతుందన్నారు. భౌతిక, రసాయన, జీవన పరిస్థితులు కూడ మెరుగుపడతాయని రంగనేతాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మణి, శ్రావణి, ఇతర రైతులు పాల్గొన్నారు.

# పండుగలా పింఛన్‌లను పంపిణీ చేసిన అధికారులు



**గోనెగండ్ల, జూలై, 1, ప్రభాతవార్త :**
గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారం సచివాలయం సిబ్బంది ఫింఛన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వృద్దులు, వితంతువులకు రూ.4వేలు ఇచ్చారు. అలాగే వికలాంగులకు రూ.6వేలు అందజేశారు.గోనెగండ్ల మండల వ్యాప్తంగా 28 గ్రామాలలో 8882 పించన్‌లను గాను సాయంత్రం లోపు 8359 ఫింఛన్‌ల పంపిణీ చేసినట్లు ఎంపీడీవో మణిమంజరి తెలిపారు.దాదాపు 95 శాతం పూర్తి చేశామని గ్రామాలలో లేని వారికి మాత్రమే ఇవ్వలేక పోయామని తెలిపారు.ఫింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయా గ్రామాల,కాలనీల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.ఫింఛన్ సొమ్ముతో అవ్వతాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 11న నిర్వహించే సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



**ఆలూరు రూరల్, జూలై 1, ప్రభాతవార్త;**
ఆలూరు నియోజకవర్గంలో ఈనెల 11న నిర్వహించే 12 సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు కె.మద్దిలేటి, నాయకులు కె.భూపేష్, నాగేంద్రయ్య, పి.రామాంజనేయులు, వి.రంగన్న, రాముడు, నాగరాజు, చాపలగోపాల్, పాండు తిమ్మప్ప, రామాంజనేయులు, రాజు, ఎఐవైఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరమణ గౌడ్ కాటసాని కుటుంబానికి ఆత్మీయుడు

**బనగానపల్లె, జూలై 1, ప్రభాతవార్తః**



బనగానపల్లె రేంజ్ అటవీశాఖ డిప్యూటి రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఈడిగ వెంకటరమణ గౌడ్‌కు మంగళవారం పట్టణంలోని బివి సుబ్బారెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈడిగ వెంకటరమణ గౌడ్ కుటుంబానికి కాటసాని కుటుంబాలనికి ఎన్నో సంవత ్సరాల అనుబంధం ఉందని ఆయన అన్నారు. అనంతరం వెంకటరమణ గౌడ్‌ను శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వెంకటరమణ బంధువులు, స్నేహితులు, కాలనీ వాసులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పింఛన్ భరోసాతో గ్రామంలో పండగ వాతావరణం



**హోళగుంద, జూలై01, ప్రభాతవార్త: :**
ఎన్టీఆర్ పింఛన్ భరోసా తో ప్రతి గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని మండల పరిధిలోని యం.డి. హళ్లి గ్రామ సర్పంచ్ సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఫించన్ భరోసా కార్యక్రమం లో భాగంగా గ్రామంలో వృద్దులకు, వికలాంగులకు ఫించన్ దారులందరికి పొద్దున్నే గ్రామంలో తిరుగుతూ ఇవ్వడం జరిగిందన్నారు ఫించన్ దారులందరు పొద్దున్నే లేచే లోపు ఇంటికొచ్చి మరి ఫించన్ ఇస్తున్నందుకు మన ప్రియతమా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం టీడీపీ తెలుగు యువత నాయకులు నాగరాజు, పెద్ద రంగారెడ్డి, లక్ష్మన్న, పెద్ద రామయ్య, సచివాలయం సిబ్బంది శీను, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..


# ఉచిత సహాయ పరికరాల నమోదుకు విశేష స్పందన



**ఆళ్లగడ్డ, జూలై 1, ప్రభాతవార్తః**
నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో ఏడిఐపి పథకం ద్వారా అలిం కో వారు వికలాంగులకు వయో వృద్దుల కోసం మంగళవారం ఆళ్లగడ్డ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయ అవరణలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించిన ఉచిత సహాయపరికరాల నమోదు శిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా క్యాంపు ముఖ్య అతిథులు మండల ప్రత్యేక అధికారి, నంద్యాల హౌసింగ్ పిడి హరిగోపాల్, వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమాలు మాట్లాడుతూ అన్నిరకాల వికలాంగులు, వయో వృద్దులు మీకు అవసరమైన పరికరాల కోసం నమోదు చేసుకోవాలన్నారు. రెండు నెలల తరువాత అలిం కో వారు ఏవరికి అవసరమైన పరికరాలు నమోదుచేసుకున్న వారందరికి అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం ఆళ్లగడ్డ ఎంపీడిఓ నూర్జహాన్ మాట్లాడుతూ బ్యాటరీ అధారిత మోటార్ ట్రైసైకిల్, చేతితో నడిపే ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్ వాకింగ్ స్టిక్స్, కృత్రిమ అవయవాలు తదితర సహాయ పరికరాలు వికలాంగులు, వయోవృద్దులకు ఉచితంగా అందజేయబడతాయన్నారు. ఇయర్ హెడ్స్‌కు మాత్రం ప్రత్యేక పరీక్ష మిషన్ అందుబాటులో లేకపోవడం వల్ల వాటి నమోదుచేయలేకపోతున్నామని నంద్యాలలో టెస్టు చేయించుకొని నమోదుచేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ హౌసింగ్ డిఈ విజయబాబు, వికలాంగుల హక్కుల పోరాటకమిటి జిల్లా అధ్యక్షులు కర్నాటి గంగాధర్‌శెట్టి, ఎంపీ కార్యాలయం నుండి ఎఫ్‌సిఐ మెంబర్ విశ్వనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు పుల్లయ్య, చౌదరి, దినేష్, సూరి, ఎంపీడిఓ సిబ ్బంది అధిక సంఖ్యలో వివిధ రకాల వికలాంగులు వయో వృద్దులు పాల్గొన్నారు

# రాఘవేంద్ర రెడ్డిని కలిసిన నూతనంగా ఎన్నికైన సొసైటీ చైర్మన్లు..

: అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు..



**పెద్దకడబూరు, జూలై 1, ప్రభాతవార్త:**
మండల పరిధిలో చిన్నతుంబలం పెద్దకడబూరు సొసైటీలకు నూతనంగా ఎన్నికైన సింగల్ విండో సొసైటీ చైర్మన్ లు మీసేవ ఆంజనేయులు కందనాతి నరసప్ప సొసైటీ మెంబర్స్ ఎంజీ నరసన్న రంగస్వామి సంజీవయ్య చంద్రశేఖర్ లు మంగళవారం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆయన సోదరుడు రామకృష్ణారెడ్డిలను కలిశారు. తమకు అవకాశం కల్పించినందుకు శాలువా పూలమాలతో కృతజ్ఞతలు తెలిపారు కొత్తగా ఎన్నికైన చైర్మన్లు రాఘవేంద్ర రెడ్డి శాలువా పూలమాలతో సన్మానించి అభినందించారు సొసైటీల అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న టిడిపి సీనియర్ నాయకులు కోడిగుడ్ల ఏసేపు ఆయా గ్రామాల టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అంతకు ముందు పెద్దకడబూరు లో నరవ దంపతులు రమాకాంత్ రెడ్డి శశిరేఖలను సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజనేయులు కలసి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ మెంబర్స్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**ఆళ్లగడ్డ, జూలై 1, ప్రభాతవార్తః**



జాతీయ వైద్యుల దినోత ్సవ వేడుకలు మంగళవారం ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెం డెంట్ సుజాత ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెం డెంట్ డా.సుజాత మాట్లా డుతూ భారత ప్రభుత్వం 1991లో జూలై 1వ తేదిని జాతీయ వైద్యుల దినోత ్సవంగా ప్రఖ్యాత వైద్యులు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డా.బిదాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రకటించిందన్నారు. వైద్యుల సేవలను గుర్తించుకొని జాతీయ వైద్యుల దినోత ్సవం జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ జఫరుల్లా, డా.రాజలక్ష్మీ, డా. ప్రీతి, డా.చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, హేడ్ సిస్టర్ గీతా కుమారి, స్టాఫ్ నర్సులు పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగుపై నాయకులకు దిశనిర్దేశం చేసిన ఎమ్మెల్యే

**వెలుగోడు, జూలై 1, ప్రభాతవార్త:**
సుపరిపాలనపై తొలి అడుగుపై నాయకులకు శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి దిశానిర్ధేశం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగృహం నందు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో బుధవారం నుండి ప్రారంభం అయ్యే సుపరిపాలనలో తొలి అడుగుపై అన్ని మండలాల పార్టీ నాయకులకు దిశానిర్దేశ్యం చేశారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ చైర్మన్ శివరామిరెడ్డి, వెలుగోడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముల్లా అబ్దుల్‌కలాం, బండిఆత్మకూరు టిడిపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షుడు రవీంద్రబాబు, మున్సిపాల్టి అధ్యక్షుడు వేణుగోపాల్, మహానంది మండల పార్టీ అధ్యక్షుడు కంచర్ల శివశంకర్, సీనియర్ నాయకులు తిరుపతయ్య, రఘుస్వామిరెడ్డి, భూపాల్‌యాదవ్, ఖలీల్‌ఖాన్, డా.జాకీర్‌హుస్సేన్, మోమీన్‌రసూల్, శీలం వీరభద్రుడు తదితరులు పాల్గొన్నారు

# నేడు యాగంటిలో వేలం పాట

**బనగానపల్లె, జూలై 1, ప్రభాతవార్తః**
మండలంలోని యాగంటి శ్రీ ఉమా మహేశ్వరదేవస్థానం నందు ఈనెల 2వ తేదిన బుధవారం 11 గంటలకు రక్షధారాలు, రుద్రాక్షమాలలు, కరుంగలి మాలలు, పూసల మాలలు, రాగి కడియాలు, అమ్ముకునే హక్కు కొరకు షీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలం దేవదాయశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడును అసక్తిగల రూ.50 వేలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చును. ఇతర వివరాల కొరకు కార్యనిర్వాహణ కార్యాలయంలో తెలుసుకోవాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి పాండురంగారెడ్డి తెలిపారు.

# పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపిన వైకాపా నాయకులు



**వెల్దుర్తి, జులై 1, ప్రభాతవార్త:**
ఏపీ మాజీ సిఎం, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి వెల్దుర్తి మండల వైకాపా నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా బూత్ కమిటిలో జిల్లా సెక్రటరీ గా చెర్లకొత్తూరుకు చెందిన వి. చంద్రశేఖర్ చౌదరిని నియమించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా ఐటీ విభాగం ఎగ్జికూటివ్ మెంబెర్ పి. చక్రపాణిరెడ్డి నియమితులు అయ్యారు. ఈ సందర్బంగా చంద్రశేఖర్ చౌదరి తో పాటు, వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పూలబొకే అందించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైకాపా నాయకులు, కార్యకర్తలకు ఆమె సూచించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలకు వైస్సార్సీపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు సంజీవరెడ్డి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టునుండి సీమకువెంటనే నీరు విడుదల చేయాలి

: నేడు కర్నూలు జలవనరుల శాఖ కార్యాలయం వద్ద దర్నా

**నంద్యాల, జూలై 1, ప్రభాతవార్తప్రతినిధి:**
కుంగభద్ర ఎగువ కావలు దిగువ కాలువలకు నీటి విడుదల చేయకుండా తుంగభద్ర డ్యాం నుండి నదిలోకి నీటిని విడుదలచేస్తున్నారని జూన్ 22 నాటికే శ్రీశైలం రిజర్వాయరు నీటి మట్టం854 అడుగులకు చేరినా సీమకు ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయలేనది అందుకు నేడు కర్నూలు జలవరుల శాఖ కార్యాలయం వద్ద దర్నా చేయనున్నామని రాయసీమ సాగు నీటి సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు. మంగలవారము నంద్యాలో అయన విలేకర్లతో మాట్లాడుతూ సాదారణ్గా రావలసిన రుతుపవనాల కంటేసుమారు 15 రోజులు ముందుగా రాయలసీమలో రుతుపవనాలు ప్రవేషించడముతో గత మే నెలలో వర్షాలు సీమలో విస్తారంగా కురువడముతో రైతులల్లో అశలు చిగురించికెసి తెలుగు గంగ యస్‌ఆర్‌బిసి ఎల్ఎస్సి అయకట్టు కింద లక్ష ఎకరాలకు పైగా పత్తి మొకర్క జొన్న సోయాబి మినుము కవది వేరుశనగ తదితర పంటలు సాగు చేశారని చెప్పారు. అయితే వాతావరణము శాఖ అంచనాలకు విరుద్దంగా రుతుపవనాల గమనం మందగించడముతో వర్షాబావ పరిసి ్థతులు నెలకొన్న నేపద్యములో ఈ పంటలను కాపాడు కోవడానికి శ్రీశైలం రిజరా ్వయరు నుంచి ప్రాజెక్టులకు తోణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని అదుకోవాలని ప్రభుత్వానికి విన్న వించిన కూడా పట్టించుకోలేదని అందుకే నేడు కర్నూల్లో జలవానరుల శాఖ కార్యాలయం వద్ద దర్నా చేస్తున్నామని చెప్పారు. కావున రైతులు దర్నాలు పాల్గొని మీ పంటలను కాపాడుకోవాలని కోరారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి -సిఐ



**తుగ్గలి, జూలై 1, ప్రభాతవార్త:**
విద్యార్థులకు చదువుతో పాటు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని పత్తికొండరూరల్ సి.ఐ.పులిశేఖర్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని కస్తూరిభా పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగంలోని హక్కులను న్యాయ వ్యవస్థలోని చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా విదార్థినీలు విద్యా హక్కు చట్టం, లైంగిక వేదింపులు,బాల్య వివాహాలు, ఫోక్సో నిర్భయ చట్టాలపై తప్పని సరిగా అవగాహన ఉండాలన్నారు. పాఠశాల,కళాశాలలో సీనియర్లు ఎవరైన ర్యాగింగ్ చేస్తే వారి వివరాలు ఉపాధ్యాయులకు తెలపాలన్నారు. ర్యాగింగ్‌లకుప్పాడేవారిపై ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో చక్కగా చదువుకొని లక్ష్యాలను నిర్ధేశించుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలలనితెఇపారు. ఏమైన సమస్యలు ఉంటే 100ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ షామిన్, ఉపాధ్యాయురాలు జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉపాధి హామీ ప్రగతి లక్ష్యాలను అధిగమించాలి



– ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలి – జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా

**నంద్యాల, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లాలో ఉపాది హామీ ప్రగతిలో లక్ష్యాలను వందశాతం అధిక మించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా ఉపాధి హామీ ఆదేశించారు. మంగళవారం స్తానిక డ్వామా కార్యాలయంలో ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ సిబ్బందితో వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలజీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ ద్వారా అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఉపాధి హామీ పనులను పటిష్టగా అమలు చేసి లక్ష్యాలలో వందశాతం ప్రగతి సాధించాలని సూచించారు. లేబర్ మొబిలైజేషన్‌లలో భాగంగా ప్రతికుటుంబానికి వంద రోజుల పని తప్పని సరిగా కల్పించాలన్నారు. అందులో భాగంగా పండ్ల తోటల పెంనపకం, లేబర్ టార్గెట్, సరాసరి దినసరి వేతనం, ఫారం పండ్స్,సోక్‌పిట్స్, నాడేప్ కంపోస్టు పిట్, కమ్యూనిటి సోక్‌పిట్స్ తదితర అంశాలలో మండలాల వారిగా ప్రగతిపై సమీక్షించారు. వెనుకబడిన మండలాల అధికారులతో కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రగతిలో వెనుక బడిన మండలాలపై ప్రత్యేక దృష్టిపెట్టి లక్ష్యాలను తప్పని సరిగా అధిక మించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డ్వామా పీడి సూర్యానారాయణ, ఎంఅండ్ ఈ బాస్కర్‌నాయుడు, ఎపిడిలు నర్సింహారెడ్డి, సాంబశివరావు, అన్వర్బపేగం, కోర్సు డైరెక్టర్లు ఏసుదాసు, పరమేశ్వరుడు,ఇస్మాయిల్, ఏపిఓలు, ఈసిలు, ప్లాంటేషన్ సూపర్‌వైజర్లు, క్లస్టర్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు సమాచారం ఇవ్వడం అధికారులకు తగదు..!

– 162 దుకాణాల గురించి నేను అడగలేదు



**మంత్రాలయం, జూలై01, ప్రభాతవార్త;** సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరిన తనకు తప్పుడు సమాచారం ఇవ్వడానికి గల కారణాలను తెలపాలని గనేకంటి రఘు తహసీల్దార్ కె.రమాదేవిని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తప్పుడు సమాచారం కాకుండా నేను దరఖాస్తు చేసుకున్న దానికి తగిన సమాచారం ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 ఫిబ్రవరి 3వ తేదీన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అన్యాక్రాంతమైన సర్వేనంబర్ 54లోని 50 సెంట్ల స్థలం గురించి, సర్వే నంబర్ 01లో గత కొన్నేళ్ల క్రితం నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్న అక్రమ కట్టడాల గురించి వివరాలు అడగడం జరిగిందన్నారు. సర్వేనంబర్ 54లో ఎల్ఎఫ్ రోడ్డును శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వారు ఆక్రమించి 1.46 ఎకరాలో బ్యాంక్ ఆఫ్ బరోడా, కర్ణాటక బ్యాంకులకు బిల్డింగ్‌లు నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే సర్వేనంబర్ 01లోని నదీ పోరంబోకు భూమిలో బృందావన గార్డెన్ అనే అద్దె గదులు సముదాయం, పంచముఖీ దర్శన్ అనే అద్దె గదుల సముదాయం, రంగభవనం అనే దాస సాహిత్య భవనం, సర్వఘ్న మందిరం, వ్యాస మందిరంతో పాటు ఇతర భవనాలను నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారని, వాటిని నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి పొందారా? లీజు అగ్రిమెంట్ ఉందా...? ఉంటే ఏ అధిఆరి ఇచ్చారు? నదీ పోరంబోకు లీజు ఎంతని నిర్ణయించారు, ఎన్ని యేళ్లు ఇచ్చారనే విషయంపై గతంలో తహసీల్దార్‌గా పనిచేసిన ఎస్.రవిని సమాచారం కోగా నేను దరఖాస్తులో ఎక్కడా కూడా ప్రస్తావించని దుకాణాల గురించి సమాచారం ఇచ్చి చేతులు దులుపుకున్నాడని, ఇది మంచి పద్ధతి కాదని అధికారులకు హితవు పలికారు. అయినా సుప్రీంకోర్టు కూడా అక్రమ కట్టడాలు తొలగించాలని ఆదేశాలు ఉన్నాయని, అమలు చేయకుండా దరఖాస్తు దారున్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఖచ్చితమైన సమాచారం అందించాలని కోరారు. లేనిపక్షంలో న్యాయ స్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం కోరతామన్నారు.

# ప్రజలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరం

– వైద్యాధికారి విజయ్‌బాస్కర్‌గౌడ్



**దేవనకొండ, జూలై01, ప్రభాతవార్త;** ప్రజలకు సేవ చేయడం దేవుడిచ్చిన వరమని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న హనుమంతప్ప పదవీ విరమణ పొందారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొని హనుమంతమ్మ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని చెప్పారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. హనుమంతమ్మ ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించారన్నారు. ఆమె సేవలు మరువలేనివని కొనియాడారు. అలాగే బదిలీపై సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా పత్తికొండకు, లలితమ్మ ఆరోగ్య కార్యకర్త పగిద్యాలకు, స్వీపర్ సునితమ్మ మద్దికెర పీహెచ్‌సీలకు బదిలీ అయ్యారు. వైద్య సిబ్బందికి వారికి సన్మానం చేసి వీడ్కోలు పలికారు. వారి సేవలను కొనియాడారు. వైద్యులు అరుణజ్యోతి, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తరణాధికారులు సాయిబాబా, రంగస్వామి, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైపర్‌లో ఘనంగా ఫోర్త్ గ్రాడ్యుయేషన్ డే



**కర్నూలు విద్య, జూలై 1, ప్రభాతవార్త:** కర్నూల నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం నాల్గవ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డా.దుర్గాప్రసాద్ డైరెక్టర్ అకాడమిక్ అడిట్ జేఎన్టీయు అనంతపూర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఫార్మసీకి మంచి భవిష్యత్త ఉందని దానిని ఉపయోగించుకొని ప్రత్యేక ఉద్యోగాలు కావాలని మైపర్ విద్యాసంస్థలు అందరికి ఉదో్యగాలు కల్పించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలిపారు. ఫార్మసీ కౌన్సిల్ అఫ్ ఇండియా ఈసి మెంబర్ మరియు సెవిన్ హిల్స్ కళాశాల అఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డా నిరంజన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఫార్మసీకి ఎంతో భవిష్యత్తు ఉందని ప్రతిఒక్కరు వారి యొక్క నిబద్దతతో పనిచేయాల్సి ఉంటుందని, అలాగే భవిష్యత్తులో ఫార్మసీ చాల రంగాల్లో విస్తరించడం జరుగుతందని తెలిపారు. ఈకార్యక్రమలో కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.మహాలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, అకాడమిక్ డీన్ రాజ్‌కుమార్, రఘువీర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలు సాధించిన బసిరెడ్డి కళాశాల విద్యార్థులు



**నందికొట్కూరు, జూలై 1, ప్రభాతవార్త:** పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాల నందు డిగ్రీ ఫైనల్ ఇయర్ బి.ఎస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగం పూర్తి చేసిన ఇద్దరు విద్యార్థినీలు లేఖ్య,ఇందు టిసిఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని కళాశాల డైరెక్టర్స్ రమేష్‌రెడ్డి, సరళాదేవి మెమోంటోలు అందజేసి అభినంధనలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు ఇవ్వడంతో వారిలో నైపుణ్యత పొంది వివిధ కంపెనీలలో ఇప్పటికే చాల మంది విద్యార్థులు ఉపాధి పొందారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా జిల్లా బిసి విభాగం ప్రధాన కార్యదర్శిగా భాస్కర్‌నాయుడు




**ఆలూరు రూరల్, జూలై 1, ప్రభాతవార్త:** వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బిసి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆలూరు మాజీ ఎంపిటిసి భాస్కర్‌నాయుడును మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా జగన్‌కు, ఆలూరు ఎంఎల్ఏ బుసినెవిరుపాక్షి మంగళవారం భాస్కర్‌నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. తనకు పదవి అందించిన నమ్మకాన్ని వమ్ముచేయకుండ ఆలూరు నియోజకవర్గంలో పార్టీ పురోభివృద్ధికి కృషిచేస్తానని భాస్కర్‌నాయుడు స్పష్టం చేశారు. భాస్కర్‌నాయుడు ఎన్నికైన సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నదవరంలో డిఎల్పీఓ పర్యటన




**నందవరం, జూలై 1, ప్రభాతవార్త:** నందవరం మండలంలో స్థానిక పంచాయితీ కార్యాలయాన్ని డిఎల్పీఓ తిమ్మక్క అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా పంచాయితీ కార్యాలయంలో రికార్డులను ఇంటిపన్నులు, హాజరు పట్టికలను పరిశీలించారు. అదేవిధంగా ప్రతి పంచాయితీ అధికారి విధులకు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించి సమయంలోనే హాజరు కావాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఉన్నటువంటి దుకాణాలను, హోటల్ యజమానులను ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదన్నారు. వేసినచో దుకాణాలపై చర్యలు తీసుకుంటామన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తడిచెత్తను, పొడి చెత్తను సంపద కేంద్రాలకు తీసుకెళ్లాలని ఎక్కడ కూడ గ్రామాలు అపరిశుభ్రంగా ఉండరాదన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి ఉంచాలన్నారు. తడిచెత్త, పొడి చెత్త కేంద్రాన్ని సందర్శించి ఇక్కడ తయారుచేసిన ఎరువులను వ్యవసాయదారులకు అమ్మి పంచాయితీకి ఆదాయం చేకూర్చాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జయలక్షీ , శ్రీనివాసులు, గోవర్ధనమ్మ, హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తరలింపు ప్రాణాలకే ముప్పు



**నందవరం, జూలై 1, ప్రభాతవార్త:** ఇసుక తరలింపులో ట్రాక్టర్ల వాహనదారుల నిర్లక్ష్యం వల్ల జనాల ప్రాణాలకే ముప్పు. పొంచి ఉంటే ప్రమాదం ఏర్పడుతుందని వాహనదారులు అందోళన చెందుతున్నారు. ఇసుక ట్రాక్టర్లకు పట్టాలకు కప్పుకొని ఇసుక తరలింపు చేస్తే ద్విచక్రవాహనదారులకు పాఠశాల విద్యార్థులకు ప్రమాదం ముప్పు తప్పే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. గాలికాలం కారణంగా ఇసుక తరలింపులో ఇసుకరేణువులు నడకబాట సాగించే విద్యార్థులు, పెద్దలపై ద్విచక్రవాహనదారుల కళ్ళల్లో చెవుల్లో, ముఖాలమీద పడుతుండడంతో విల విలలాడుతున్నారు. ఇట్లాటి పరిస్థితుల్లో ప్రమాదాలు తలెత్తే అవకాశాలున్నట్లు తెలుసో్తంది. నాగలదిన్నెలో ఇసుక రీచ్ లేకున్నా ఇసుక తరలిస్తునే ఉన్నారు. అనునిత్యం ఇసుక ట్రాక్టర్లు ప్రభుత్వ కార్యాలయాల ముందు తరలిస్తుంటే తమకేమి పట్టనట్లుగా అధికారులు నిర్లక్ష్యపు నీడలో విధులు నిర్వహిస్తున్నారు. నాగలదిన్నె నుండి ఎమ్మిగనూరు పట్టణానికి దూరాన్ని బట్టి ధర నిర్ధారించి రూ.34 వేల ఇసుక మాఫీయా సొమ్ము చేసుకుంటున్నట్లు గ్రామీణ వాసులు అరోపిస్తున్నారు. ఇసుక తరలింపు వాహనాల యజమానులు పట్టకాల నిబంధన అమలుకు చర్యలు తీసుకొని ఇసుకపోటు ముప్పు ప్రమాదబారీ నుండి రక్షించాలని రెవిన్యూ పోలీసులకు ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.

# పరిశోధనలకు పునాది అవుతుంది క్లస్టర్ యూనివర్శిటి



**కర్నూలు విద్య, జూలై 1, ప్రభాతవార్త:** క్లస్టర్ యూనివర్శిటి భవిష్యత్తులో పరిశోధనలకు పునాది అవుతుందని రిజిష్టర్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్శిటి ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల 167వ అవిర్భావ దినోత్సవ వేడుకలు కర్నూలు జిల్లా మేధావుల వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా క్లస్టర్ యూనివర్శిటి రిజష్టర్ డా.కట్టా వెంకటేశ్వర్లు హాజరయి మాట్లాడుతూ కర్నూలు జిల్లా చరిత్రలో ఎంతో మంది మేధావులు స్వాతంత్ర్య సమరంలో పోరాడారని వారి గురించి తెలుసుకోవాల్సిన అవసరం నేటి యువతకు ఎంతైనా ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సభాధ్యక్షులు ఇందిరా శాంతి మాట్లాడుతూ కర్నూలు జిల్లా చరిత్ర, సంస్కృతి విశిష్టమైందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అనేక రకాల త్యాగాలు బలిదానాల ఫలితంగా జిల్లాకు జాతీయస్థాయిలో కీర్తి దక్కిందని చెప్పారు. జిల్లా మేధావుల వ్యవస్థాపకులు ఆచార్య మన్సూర్ రెహమాన్ మాట్లాడుతూ ప్రధమ స్వాతంత్ర్య పోరాటానికి 57సంవత్సరాల ముందే కర్నూలులో మూడు గొప్ప తిరుగుబాట్లు జరిగాయిన తెర్నికల్ గ్రామం కర్నూలు సంస్థానం 66 గ్రామాల పరిధిలో పాలేగారుల తిరుగుబాట్లు ఈగడ్డ యొక్క పౌరుషాన్ని తెలియజేస్తున్నాయి. క్లస్టర్ విశ్వవిద్యాలయ డీన్ డా.అక్తర్ బాను మాట్లాడుతూ వివిధ రంగాల్లో కర్నూలు జిల్లా సాధించిన ప్రగతి మిగతా ప్రాంతాలకు మార్గదర్శకమైందని జిల్లా నుండి అనేక మంది మేధావులు జాతికి సేవలు అందించారని అయితే నేడు జిల్లా పరిస్థితి అశాజనకంగా లేకపోవడం దురదృష్టకరమన్నారు. కెవిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లా చరిత్ర ఘనంగా ఉన్నా అభివృద్ధి పరంగా ఇంకా ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో డా.సోమశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలి

– జూలై4న పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేతకు రైతాంగం తరలిరావాలి – ఎపి రైతుసంఘం



**రుద్రవరం, జూలై 1. ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని శ్రీశైలం బ్యాక్‌వాటర్‌ను పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా విడుదల చేసి నంద్యాల జిల్లాలోని వెలుగోడు, గోరుకల్లు రిజర్వాయర్లు నింపాలని, తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసి, కాలువల ద్వారా నంద్యాల జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు, చెరువులను నింపాలని ఎపి రైతుసంఘం నంద్యాల జిల్లా కమిటీగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని ఎపి రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి టి.రామచంద్రుడు, చిన్నకంబలూరు రైతులు ప్రభుత్వాని న్ మంగళవారం కోరారు. ప్రధానంగా శ్రీశైలం రిజర్వాయరు నీటిమట్టం 854 అడుగులు దాటిపోయినందు వల్ల కృష్ణాజలాలను వాడుకునే హక్కు ఉన్నందు వల్ల వెంటనే ప్రభుత్వం పోతిరెడ్డిపాడు గేట్లు ఎత్తివేసి కృష్ణాజలాలను విడుదల చేయాలని కోరారు. 872 అడుగులకు నీటిమట్టం చేరిన కూడ రాష్ట్రప్రభుత్వం నీరు విడుదలలో కాలయాపన, నిర్లక్ష్యం చేస్తున్నందు వల్ల రాయలసీమ జిల్లాల రైతాంగానికి అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే ఇరిగేషన్ బోర్డు సమావేశం నిర్వహించి పోతిరెడ్డిపాడు గేట్ల ద్వారా నీరు విడుదల చేయాలని, జూన్ 3వతేదీలోపు ప్రభుత్వం నీరు విడుదల చేయకపోతే ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి పోతిరెడ్డిపాడు గేట్ల వద్దకు వెళ్లి గేట్లు ఎత్తేకార్యక్రమం చేస్తామన్నారు. అందుకు నంద్యాల జిల్లాలోని రైతులందరు తరలిరావాలని రైతాంగానికి పిలుపునిచ్చారు. అలాగే తుంగభద్ర నది, సుంకేసుల వద్ద నుంచి కెసికెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామరైతులు రామకిట్టు, శివక్రిష్ణ, గోపాల్, నాగయ్య, బాలు, లింగమయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సిపిఎం బుక్‌లెట్ విడుదల



**నందికొట్కూరు, జూలై 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై సిపిఎం పార్టీ ముద్రించిన బుక్‌లెట్‌ను స్తానిక కార్యాలయంలో ప్రజా వైద్యశాల డాక్టర్.నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు విడుదల చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతు 2025జూన్ 12నాటికి కూటమి ప్రభుత్వం పాలన ఏడాది పూర్తి అయిందని కానీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయక పోగా కార్పోరేట్లకు వరాలు పేదలకుశాపాలుగా మారాయని వారు ఆరోపించారు.నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని లేని ఎడల ప్రతినెల రూ.3వేలు నిరుద్యోగభృతి ఇస్తామని, సచివాలయ వాలెంటీర్లను తొలగించకుండా కొనసాగిస్తామని హామీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయకుండా తొలగించారని విమర్శించారు. పేద ప్రజలకు అంధిస్తున్న ప్రజా పంపిణి వస్తువులు రద్దుచేసి నగదు బదిలీ పథకం కింద మార్చేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని వారు ఆరోపించారు.కూటమి ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో ఐక్య పోరాటాలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు, టి.గోపాలకృష్ణ, పి.పక్కీర్‌సాహెబ్, వి.రామకృష్ణ, రాజశేఖర్, అబుబకర్ తదితరులు పాల్గొన్నారు.

# కంపానిధులతో నర్సరీలో మొక్కల పెంపకం

– రుద్రవరం ఇంచార్జి రేంజ్ అధికారి ముర్తుజావలి



**రుద్రవరం, జూలై 1, ప్రభాతవార్త:** రుద్రవరం అటవీశాఖ కార్యాలయ ఆవరణంలో కంపా నిధులతో నర్సరీ ఏర్పాటుచేసి మొక్కలపెంపకం చేపడుతున్నట్లు రుద్రవరం ఇంచార్జి రేంజ్ అధికారి, డిప్యూటీ రేంజర్ ముర్తుజావలి మంగళవారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీశాఖ ఉన్నతాధికారులు నర్సరీలు ఏర్పాటుచేసి మొక్కలు పెంచేందుకు రూ.17లక్షల కంపానిధులు మంజూరు చేశారన్నారు. నర్సరీలో లక్ష మొక్కల పెంపకం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నర్సరీలో మొక్కలు పెంచేందుకు నీటి సౌలభ్యత కొరకు కంపా నిధులతోనే బోరు ఏర్పాటుచేస్తున్నామన్నారు. నర్సరీలో బోరు ఏర్పాటుచేయడం ద్వారా మొక్కలకు నిరంతరం నీటి సౌకర్యం ఉంటుందని ఆయన తెలిపారు.

# వైయస్సార్సీపి సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా ఈశ్వర్‌రెడ్డి



**తుగ్గలి, జూలై 1, ప్రభాతవార్త:** వైయస్సార్సీపి కర్నూలు జిల్లా సోషల్ మీడియా కార్యదర్శిగా బొందిమడుగుల ముడియాల ఈశ్వర్‌రెడ్డిని నియమిస్తూ మంగళవారం వైసిపి కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు విడుదల చేశారు. మండలంలోని బొంది మడుగుల గ్రామానికి చెందిన ఈశ్వర్‌రెడ్డి వైసిపి ఆవిర్భావం నుండి వైసిపి లో కొనసాగు పార్టీ అభివృద్ధికి ఎంతో కృసి చేశారు. ఆయన సేవలను గుర్తించి వైసిపి కర్నూలు జిల్లా ప్రత్యేక సోషల్ మీడియా జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఆయన మాట్లాడుతు జిల్లాలో ఎంతో కీలకమైన పోష్టులో తననినియమించడం వలన పార్టీ అధ్యక్షుడు వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డికి జీవి తాంతం రుణపడి ఉంటానన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి



**ఆస్పరి, జూలై 1, ప్రభాతవార్త:** గ్రామలు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని టిడిపి నాయకులు వెంకటేష్,రవిరెడ్డి, జైకృష్ణలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో నీటి సమస్యఅధికంగా ఉండడంతో ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ సమాకారంతో మంచినీటి బోరు వేయించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 360 అడుగులలోనే 2ఇంచులు నీరు పడిందని గ్రామస్తులు హార్షం వ్యక్తం చేశారు.ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్ర,మానిక్యం, సత్యనారాయణరెడ్డి, ఖాసింబాషా,నాగరాజు పాల్గొన్నారు.

# రైతులు ఎరువులు కొంటే తప్పని సరిగా రషీద్ తీసుకోవాలి



**తుగ్గలి, జూలై 1, ప్రభాతవార్త:** రైతులు ఎరువుల దుకాణాలలో ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనుగోలు చేస్తే తప్పని సరిగారషీదు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి సురేష్‌బాబు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అలాగే అన్నదాత సుఖీభవ పథకం గురించి అవగాహాన కల్పించారు.అనంతరం స్తానిక ఎరువుల దుకాణాలను అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నకిలీ విత్తనాలు, పురుగు మందుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైన దుకాణాలలో నకిలీ మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పి.ఎం.కిసాన్ పెండింగ్ లిస్టులో ఉన్న రైతులు రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్ళి సమాచారం ఇవ్వాలని, కౌలు రైతులు తప్పని సరిగా కౌలు కార్డులను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోకాశీ రంగస్వామి,పంచాయితీ కార్యదర్శి పద్మావతి, ఏఈఓ లక్ష్మీనారాయణ,పి.ఏ.వెంకటేష్, విహెచ్ఏ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై దాడి..

– వ్యక్తిపై కేసు నమోదు

**మంత్రాలయం, జూలై01, ప్రభాతవార్త;** మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఓ మహిళపై వ్యక్తి దాడి చేసిన ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివాంజల్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు... గ్రామానికి చెందిన గుండుపోగుల మాణిక్యమ్మ అనే మహిళ స్థానిక ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలలో స్వీపర్‌గా పనిచేస్తోంది. అయితే అదే గ్రామానికి చెందిన గుండుపోగుల రంగన్న అనే వ్యక్తి పాఠశాలలో పనిచేస్తున్న మహిళను నానా దుర్భాషలాడుతూ మహిళపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడిలో మహిళకు గాయాలయ్యాయని, మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మండల పరిషత్ అభివృద్ధికి కృషి


– ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం – నూతన ఎంపీడీఓ జ్యోతి



**దేవనకొండ, జూలై01, ప్రభాతవార్త;** మండల పరిషత్ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన ఎంపీడీఓ జ్యోతి పేర్కొన్నారు. మంగళవారం ఆమె స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పనిచేస్తున్న బి.వి.రమణ పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో కడప జిల్లా కమలాపురం ఎంపీడీఓగా పనిచేస్తున్న ఎస్.జ్యోతి సాధారణ బదిలీల్లో భాంగా దేవనకొండకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోరాదన్నారు. సమస్యలు ఉన్న వారు నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ విజయ్‌కుమార్



**మంత్రాలయం, జూలై01, ప్రభాతవార్త;** ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబరర్‌రాల పట్ల జాగ్రత్తగా ఉండాలని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని రచ్చుమర్రి మోడల్ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవ్ టీజింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. కొత్త విద్యార్థులను ర్యాగింగ్ చేయడం నేరమన్నారు. మహిళలను గౌరవించడం మన సంప్రదామన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే పడే శిక్షలను వివరించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. ప్రిన్సిపల్ అశోక్‌నాయక్, లెక్చరర్‌లు నళిని సోమలింగ, వైష్ణవి, భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ ఇన్‌చార్జిని సన్మానించిన సొసైటీ డైరెక్టర్‌లు



**మంత్రాలయం, జూలై01, ప్రభాతవార్త;** మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిని మంచాల సహకార సంఘం డైరెక్టర్‌లు డీసీ తిమ్మప్ప, చేపల నాగేష్‌లు మంగళవారం ఘనంగా సన్మానం చేశరు. ముందుగా ఇన్‌చార్జిని శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. అదేవిధంగా సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డిని సత్కరించారు. టీడీపీ పార్టీలో మాకు పదవులు కల్పించిన టీడీపీ అధిష్టానంకు, ఇన్‌చార్జికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు, ఎంపీటీసీ వెంకటేష్, కమ్మరి నరసింహులు, గుడిసె రాజన్న, ఎస్ఎంసీ చైర్మన్ నతానియేలు, శివ పాల్గొన్నారు.

# నేటి నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం

– మండల అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి



**బండిఆత్మకూరు, జూలై 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ముమ్మడి నాగకృష్ణారెడ్డి తెలిపారు. మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు ఈ నెల 2వ తేది నుండి 31వ తేది వరకు మండలంలోని ప్రతిగ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమం అభివృద్ధి ప్రజలకు తెలియజేసేలా డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు వివరిస్తామన్నారు.

# అంకిరెడ్డిపల్లెలో తాగునీటి సమస్య



**కొలిమిగుండ్ల, జూలై 1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డుమీదకు వచ్చి పలువురు మహిళలు నిరసన తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో వికలాంగులు, వృద్దులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్యను తీర్చాలని ఈసందర్భంగా అధికారులను కోరారు.

# ఘనంగా జనసేన నాయకులు ఇరిగేల జన్మదిన వేడుకలు




**ఆళ్లగడ్డ, జూలై 1, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ తాలూక జనసేన పార్టీ నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి సోదరులు ఇరిగేల సూర్య నారాయణరెడ్డి 60వ జన్మదిన వేడుకలు మంగళవారం తమ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తాలూకలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు కేక్ కట్‌చేసి ఆయన బోకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్య క్రమంలో డాలు రత్నమయ్య, మాబు వుశేన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**శ్రీశైలంప్రాజెక్టు, జులై01, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టు ఆత్మకూరు పరిధిలోని శ్రీశైలం మండలంలోని 2వ కేంద్రంలో ఖాళీగా ఉన్నా అంగన్‌వాడి కార్యకర్త ఖాళీ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు శ్రీశైలం మండలం అంగన్‌వాడి సూపర్‌వైజర్ అంజిలి మంగళవారంనాడు తెలిపారు.ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు,ఆత్మకూరు శిశు అభివృద్ధి సేవా పథకాధికారిని ఎస్.కోటేశ్వరి అదేశాల మేరకు తెలియపరచడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యకర్త పోస్టుకు బిసి–సి కేటగిరికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అభ్యర్ధి తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత కలిగి,వయస్సు 21 సంవత్సరములు నిండి 35 సంవత్సరములు వయస్సులోపు వారై ఉండాలని తెలిపారు.అసక్తి కలిగి దరఖాస్తు చేసుకోనే అభ్యర్ధులు 9 రకములు జిరాక్స్‌నకలు కాఫీలను జతపరచవలసిందిగా కొరారు.పూర్తి చేసిన దరఖాస్తు పారం,జిరాక్స్‌నకలు కాఫీలను ఈ నెల 10వ తేది సాయంకాలం 5గంటలలోపు ఆత్మకూరు సి.డి.పి.ఒ కార్యలయంలో పనిదినముల్లో సమర్పించవలేనని చెప్పారు.

# వైఎస్సార్సీపీ స్టూడెంట్ యూనియన్ ఎంపిక

– వైఎస్సార్సీపీ స్టూడెంట్ యూనియన్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోయ ఉపేంద్ర

**కౌతాళం, జూలై01, ప్రభాతవార్త;** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ స్టూడెంట్ యూనియన్‌ను ఎంపిక చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కౌతాళం మండలానికి చెందిన బోయ ఉపేంద్రను నియమించారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ తనకు ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించిన వైఎస్సార్సీపీ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగార్జునయాదవ్‌కు, మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, వైఎస్సార్సీపీ కౌతాళం మండల అధ్యక్షులు ప్రహ్లాద్ ఆచారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశరు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యారంగ సమస్యలపై పోరాడతానని చెప్పారు.

# సువరిపాలనకు తోలి అడుగు కార్యక్రమాలను విజయవంతం చేయండి.

: టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

కర్నూల్ హాస్పిటల్ జూన్ 1 ప్రభాతవార్త :



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి గౌ., నారా లోకేష్ ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారనీ, ఇందులో భాగంగానే ఈ నెల 2వ తేది నుండి నెల రోజుల పాటు గతసంవత్సరం పరిపాలనలో ప్రజలకు అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యకమాలు, అలాగే వై.సి.పి. అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి ఓటమి తర్వాత రాష్ట్రంలో కొనసాగించినటువంటి ఆరాచకాలను ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించేలా కార్యాచరణను సిద్ధంచేశారనీ, వారి ఆదేశాను సారం రేపటి నుండి జిల్లాలోని అన్ని గ్రామాలలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలుగు దేశంపార్టీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఈ రోజు వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ సుపరిపాలనకు తొలిఅడుగు కర్నూలు జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి చెందిన మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జీలు, చైర్మన్లు, ఇంటింటికి వెళ్లి సంవత్సర పాలనలో సాధించిన అభివృద్ధి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందనీ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పార్లమెంట్, నియోజక వర్గం, మండల స్థాయి నాయకులతోపాటు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జీలు, నామినేటెడ్ పదవులలో ఉన్న నాయకులు, అన్ని స్థాయిల కమిటీల నాయకులు, కార్యకర్తలు, పార్టీకి చెందిన యం.పి.టి.సి.లు, సర్పంచులు, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అభిమానులు పాల్గొనాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన నాయకులు ప్రజలకు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసినటువంటి అభివృద్ధి ముఖ్యంగా సామాజిక పెన్షన్ల పెంపు, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, డి.యస్.సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్, ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఉచిత ఇసుక పాలసీ, అన్నా క్యాంటీన్ల పునః ప్రారంభం, తల్లికి వందనం క్రింద ప్రతి విద్యార్థి తల్లికాతాలో ఒక్కొక్కరికి రూ.13ల చొప్పున జమ చేయడం, వంటి వాటితోపాటు త్వరలో రైతన్నలకు ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యము, నిరుద్యోగభృతి వంటి వాటిని ఆచరణలోకి తీసుకొని రావడం జరుగుతుందన్న విషయాలను ప్రజలకు వివరించాలనీ తెలియజేశారు. అదేవిధంగా వై.యస్. జగన్మోహన్రెడ్డి గత సంవత్సర కాలంగా చేస్తున్న అరాచకాలను ముఖ్యంగా అనంతపురం జిల్లాలో జరిగిన హెలి క్యాప్టర్ సంఘటన, పొదిలిలో మహిళలపై దాడులు, ఇటీవల పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో వ్యక్తి మృతి ఇవికాక జగన్ రెచ్చగొటే విధంగా మాట్లాడుతున్న తీరు, వీటన్నింటిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలనీ తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి చెప్పుకొలేని పరిస్థితి కారణంగా ప్రతిపక్షంలో ఉండాల్సి వచ్చిందనీ, దానికి తోడు జగన్మోహన్రెడ్డి అనునిత్యం చేస్తున్న అబద్ధ ప్రచారం వంటివి ఉన్నాయనీ, ప్రస్తుతం అప్రమత్తంగా ఉండి వాటన్నింటిని ప్రజలకు తెలిజెప్పాలనీ కోరుచున్నాను.

# బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న మంత్రి

నంద్యాల, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధి:



బనగానపల్లెలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను రోడ్డు భవనాల పెట్టుబడు మౌళిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్రెడ్డి మంగళవారం మధ్యాహ్న భోజన తయారు చేసే వంట గదిని పరిశీలించి భోజన నాణ్యత ప్రమాణాలు, ఆహార పదార్థాల రుచిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి రోజు విద్యార్థులకు మెనుప్రకారం తప్పని సరిగా నాణ్యమైన భోజనం పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకానికి సంభంధించిన స్టాక్ నిలువ ఉన్న గదిని పరిశీలించి అధికారుకు పలు సలహాలు సూచలను చేశారు. ఈ నెల 5వ తేదీన బనగానపల్లెలో పెద్దఎత్తున చేపట్టబోయే మొక్కలు ననాటే కార్యక్రమం(ప్లాంటేషన్)ను ధిగ్విజయం చేస్తూ పాఠశాల ఆవరణంలోకూడా మొక్కలు నాటి వాటి సంరక్షణ భాధ్యతలు తీసుకోవాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలకు సరైన టాయిలెట్ సదుపాయం లేదని ఉపాధ్యాయులు మంత్రి దృష్టికి తెచ్చారు. టాయిలెట్ నిర్మాణానికి దాదాపు రూ.20లక్షల మేరకు నిధులు అవసరం అవుతుందని అధికారులు మంత్రికి వివరించారు. మంత్రి విద్యార్థుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల ఆవరణలో ఆకతాయిలు మద్యం తాగి అల్లరి చేస్తున్నారని మంత్రి దృష్టికి రాగా అల్లరి మూకల చేష్టలను ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సి.ఐ.ని ఆదేశించారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

: 10 లక్షలతో చేపట్టిన ఇంటింటికీ కుళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దకడబూరు జూలై 1 ప్రభాత వార్త



: గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి మండల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగరెడ్డి అన్నారు మండల పరిధిలో నాగలాపురం గ్రామంలో దాదాపు 10 లక్షల నిధులతో చేపట్టిన ఇంటింటికీ తాగునీటి కుళాయిలను గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రికతో కలిసి ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జల్ జీవన్ మిషన్ కింద రూ.26.50 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా పంచాయతీ మరియు మండల పరిషత్ నిధులతో చేపట్టిన ఈ పథకం ద్వారా గ్రామంలో నీటిసరఫరా జరుగుతుందన్నారు నియోజవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అధికారంతో సంబంధం లేకుండా ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు చేసేందుకు తాను ముందు ఉంటాన్నారు రాజకీయ పార్టీలక తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రభావతి గారు, ఏఈ సాయి కుమార్, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు రవి చంద్రరెడ్డి, వైసిపి నాయకులు హనుమంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ముక్కరన్న, ఆర్లప్ప, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## వైయస్ జగన్ ను కలిసిన.. నరవ రాజశేఖర్

పెద్దకడబూరు జూలై 1 ప్రభాతవార్త :



విజయవాడలో మంగళవారం జరిగిన వైసిపి యువజన విభాగం రాష్ట్ర స్థాయి సమావేశానికి మంత్రా లయం నుండి పెద్దకడబూరు నరవ రాజశేఖర్ హాజరయ్యారు ఈ సందర్భంగా నరవ రాజశేఖర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ అధినేత వైయస్ జగన్ ఆధ్వర్యంలో జరిగిన యువజన విభాగం సమావేశానికి హాజరు కావడం జరిగిందని పార్టీ బలోపేతంపై తమ అధినేత వైఎస్ జగన్ తమకు అనేక సూచనలు చేశారన్నారు అనంతరం తమ నేత జగన్ ను కలిసి తమ నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిమాణాలను జగన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు పాదయాత్ర చేసే సమయంలో వైసీపీ సోషల్ మీడియా వారియర్స్ ను ప్రతి ఒక్కరిని కలుస్తానని తమ నేత జగన్ చెప్పారన్నారు

## భాష్యం పాఠశాల లో డాక్టర్స్ డే వేడుకలు



ఎమ్మిగనూరు. జూలై 01 ప్రభాతవార్త :

భాష్యం పాఠశాల చైర్మన్ రామకృష్ణ. సీఈఓ అనిల్ ఆదేశాల మేరకు డాక్టర్స్ డే వేడుకలు నిర్వహిచారు. సందర్భంగా ఎమ్మిగనూరు భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి కవిత గారు విద్యార్థిని విద్యార్థులతో కలిసి పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు డాక్టర్లకు పుష్పగుచ్ఛమిచ్చి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మనిస్తాడని భాష్యం ప్రిన్సిపల్ కవిత గారు అన్నారు. ఆపదలో ఉన్న మనిషికి డాక్టర్ వైద్యం అందించి పునర్జన్మ నిస్తాడాని అందుకే డాక్టర్లను వైద్యోనరాయణ. హరి అంటరాని చెప్పారు.. కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యా. బుద్ధి నేర్పిన గురువులు తరువాత దేవుడితో డాక్టర్ సమానం అని తెలిపారు.. అందుకే ప్రతి ఒక్కరు డాక్టర్లను గౌరవించాలని ఆమె అన్నారు.. ప్రిన్సిపాల్ తో పాటు ఇంచార్జి అనురాధ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న భక్తులకు ఉచిత స్పర్శదర్శనం ప్రారంభం

శ్రీశైల ంప్రాజెక్టు, జులై01, ప్రభాతవార్త

శ్రీశైలం మల్లన్న పేద భక్తులకు మంగళవారం నుండి ఉచిత స్పర్శదర్శనం ప్రారంబించడం జరిగిందని దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు స్పష్టం చేసారు. గతంలో నిలిపివేసిన ఉచిత స్పర్శదర్శనంను తిరిగి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వివరించారు. కాగా మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 1.45 గంటల నుండి 3.45 వరకు దర్శనం కొనసాగుతుందని తెలిపారు. ఆధార్ కార్డు ద్వారా దేవస్థానం టోకెన్ జారిచేయడం జరుగుతుందని చెప్పారు. ఉచిత స్పర్శదర్శనంను 1200 నుండి 1300 మంది భక్తులకు దర్శనం కలిగే అవకాశం ఉంటుందని అన్నారు. సంప్రదాయ వస్త్రములతో మల్లన్న స్పర్శదర్శనం చేసుకోవాలని తెలిపారు.

# సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరుస్తున్న కూటమి ప్రభుత్వం

- ఒకటో తేదీనే లబ్ధిదారులకు పింఛన్ల అందజేత
- పింఛన్లను అందజేసిన వీరభద్రగౌడ్

ఆలూరు, జూలై01, ప్రభాతవార్త;



సంక్షేమ పథకాలను ప్రజల దరికి కూటమి ప్రభుత్వం చేరుస్తుందని, ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్దారులకు పింఛన్లను అందజేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆలూరు పట్టణంలోని 3వ వార్డులో ఇంటింటికి వెళ్లి పింఛన్లను టీడీపీ ఇన్చార్జి పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ వార్డుల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా, మౌలిక వసతులు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబునాయుడు పింఛన్లను పెంచారన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి వర్తింపజేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు.

**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం**

సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఆలూరు టీడీపీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల టీడీపీ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మై టీడీపీ యాప్, సూపర్ సిక్స్ పథకాల గురించి క్షుణ ంగా తెలుసుకోవాలన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. యేడాది పాలన పూర్తి కావడంతో యేడాది పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. పార్టీ అధిష్టానం మేరకు ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఎస్ వెంకన్న, ఆలూరు నియోజకవర్గంలోని మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీశైలం నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు ప్రారంభం

: ఇందిరేశ్వరం గ్రామం నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి

: ప్రజలో విస్తృతంగా ప్రచారం కొనసాగించేందుకు లాంచనంగా ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరు, జూలై01, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజలకు ఎన్డిఏ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా నేటి నుంచి శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆద్వర్యంలో నెల రోజుల పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమంపై అభివృద్ధిపై ఇంటింటి ప్రచారం కొనసాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నేడు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఇందిరేశ్వరం గ్రామంలో లాంచనంగా కార్యక్రమం ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుపరిపాలన తొలిఅడుగు అంటూ ముందుకు వెళ్తాన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీర్లు, యూనిట్ ఇంచార్జీలు, క్లస్టర్ మండల అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ఏడా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బిజెపి నేతృత్వంలో జరుగుతున్న ఎన్డిఏ కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి ఫలాలను ప్రజల వద్దకే సుపరిపాలన తీసుకెళ్లాలన ఆశయంను ముందుకు వెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు ఎంఎల్ఏ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కుటుంబంను కలసి ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయం, సంక్షేమాల లబ్దిని వివరించి వారికి ఏమైన పథకాలు అందించడంలో ఏమైన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన (మై టిడిపి యాప్) నందు నమోదు చేయాలని బుడ్డా రాజశేఖరరెడ్డి తెలియజేశారు. ప్రతి ఒక్కరికి తల్లికివందనం ద్వారా ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలు ఉన్నారో ప్రతి విద్యార్థికి రూ.15వేలు, ఎన్టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణి క్రింద వృద్దులకు, వితంతువులకు రూ.4వేలు, దివ్యాంగులు, కుష్టువ్యాది గ్రస్తులకు రూ.6వేలు, కిడ్నీ, కాలేయం, తలషేమియా బాధితులకు రూ.10వేలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.15వేలు, దీపం పథకం క్రింద అర్హులైన ప్రతి ఒక్కరికి ఏడాదికి 3 గ్యాస్ ఉచిత సిలిండర్లు, యువతకు మెగా డిఎస్సీ పోలీసు రిక్యుట్మెంట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు, ఆగష్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రూ.20వేలు, అన్న క్యాంటిన్ పునరుద్దరతో పాటు రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని చూపిస్తూ ప్రజలో సుపరిపాలన తొలి అడుగు అంటూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల సమ్యలపై ఇంటింటికి తిరిగి ప్రతి విషయాని యాప్ ద్వారా నమోదు చేసే విదంగా ముందుకు వెళ్లే విదంగా ఎన్డిఏ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది.

## కక్ష సాదింపు మాని.. పనులకు బిల్లులు ఇవ్వండి : భూమా

నంద్యాల, అగస్టు 1, ప్రభాతవార్తప్రతినిది

రాష్ట్ర వ్యాప్తంగా 2018-19 సంవత్సరములో ఉపాదికి కింద నాడు చేపట్టిన పనులకు బిల్లులు ఇవ్వాలని మాజీ యంయల్ఏ భూమా బ్రహ్మన ందరెడ్డి కోరారు. తెలుగు దేశం పార్టి అదిష్టానము అదేశాలతో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో ఉపాది బిల్లుల మంజూరు కోసం రా ్యలీ దర్నా, వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమము చేపట్టారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతు ప్రభుత్వం గతంలో చేపట్టిన పనులకుకు సంబందించిన బిల్లులను మూలనపడేసి కక్షసాదింపు చర్యలకు దిగిందని అరోపించారు. 2019 జూన్ తర్వాత చేయబడిని ఎఫ్టిఓలకు గ్రీన్ చానల్ పిడి ఖాతా ద్వారా మెటీరియల్ కాంపోనెంట్ చెల్లించేందకు ప్రభుత్వం నిర్ణయిందన్నారు. అయితే జూన్ 2019కి ముందు పెండింగులో ఉన్న బకాయిలు ఎఫ్టిఇ మెటీరియల కాంపోనెంట కింద సుమారు 2000కోట్లు ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం పెండింగు ఉన్న జూన్ 2019 కి ముందకు చేయబడిన ఎకాంపోనెంట్ బిల్లులు చెల్లించక పోవడము రాజకీయలంగా ప్రేరేపించబడినట్లు కనిపిస్తుందన్నారు. ప్రాదాన్యత ప్రాతిపదికన పెండింగు బిల్లు చెల్లింపులకుసంబందించి బారత ప్రభుత్వంము నిర్వేశించిన మార్గదర్శకాలను ప్రభుత్వం పాటించడము లేదన్నారు. 2017-18 మరియు 2018-19 అర్థిక సంవత్సరములో చేసిని పన్లుఉ సంబందించిన సోషియల్ అడిట్, నాణ్యత తనికీలు పూర్తఅయిన ఎఫ్టిఓలు తయారు అయినప్పటికి చెల్లింపులు చేయకుండ జాప్యము చేస్తుందన్నారు. వాటిన వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. అనంతము యండిఓకు వినతిపత్రము అందించారు

## సి.యం.రిలీఫ్ పేదలకు ఓ వరం



నందికొట్కూరు, జూలై 1, ప్రభాతవార్త:

రాష్ట్ర సి.యం.రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం పట్టణంలోని మారుతినగర్కు చెందిన డాలు లక్ష్మిదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.84,443ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పేద వారు ఆనారోగ్యానికి గురై భాధపడుతున్న వారికి అంధిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని బాగుండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ బాస్కర్రెడ్డి, టిడిపి నాయకులు పాణ్యం వేణుగోపాల్, ముర్తుజావలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం..!

- ఇసుకాల ఎత్తిపోతల పథకం నుండి నీటిని విడుదల చేసిన ఎమె ్మల్యే



గిత్తా

పాములపాడు రూరల్, జూలై 1, ప్రభాతవార్తః

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని నందికోట్కూరు ఎమె ్మల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండలంలోని కృష్ణారావు పేటలో పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని రూ.4 వేల పెన్షన్ను ఎమ్మెల్యేచేతుల మీదుగా పంపిణి చేశారు. అనంతరం ఇస్కాల ఎత్తిపోతల పథకం నుండి బటన్ నొక్కి 19.5 క్యూసెక్కుల సాగునీటిని పంట పొలాలకు విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామిలు నేరవేరుస్తు సంవత ్సరకాలంలో సుపరిపాలన ప్రజలకు అందించారన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రైతులకు ఈప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, తహశీల్దార్ సుభద్రమ్మ, టిడిపి నాయకులు హరినాథ్రెడ్డి, వెంకటేశ్వర్రావు, గోవిందు, రామకృష్ణ, లక్ష్మీకాంతరెడ్డి, సన్ని, జనార్ధన్, భాస్కర్రెడ్డి, బాలమల్లేశ్వర్రెడ్డి, నాగలక్ష్మిరెడ్డి, లింగస్వామి, ఏసేపు, వివిధ గ్రామాల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు రేంజ్ డీఐజీని కలిసిన వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్

**దేవనకొడ, జూలై01, ప్రభాతవార్త;** కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్కుమార్ను మంగళవారం మర్యాదపూర్వకంగా వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామ చంద్రనాయుడు కలిశారు. శాలువా వేసి సన్మానించారు. కర్నూలు రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.



## పించను పంపిణీలో వృద్ధుల కళ్లల్లో చిరునవ్వు -మంత్రి ఫరూక్

నంద్యాల, జూలై 1, ప్రభాతవార్తప్రతినిధి:

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారము యన్టిఆర్ భరోసా పించను రూ 4000 పంపిణీ చేస్తున్న సమయంలో వృద్దుల కళ్లలో చిరునవ్వు కనిపిస్తున్నదని రాష్ట్ర న్యాయ, ముస్లీం సంక్షేమ శాఖ మంత్రి యన్యండి ఫరూక్ అన్నారు. మంళవారము పట్టణంలోని 36వ వార్డులో యన్టిఆర్ భరోసా పించనులను అయన ఇంటింటికి వెళ్లి అందించారు. కొందకు మంచానికి పరిమితము కావడముతో వారి ఇంటికి వెళ్లి మవారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పించను అందించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ మా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని చెప్పారు. ఎన్నికల సమయములో ఇచ్చిన ప్రతి వాగ్దానము నేరవేరుస్తున్నామని చెప్పారు. నాడు వృద్దుల, వితంతువులు, వికలాంగులను దృష్టిలో ఉంచుకుని వారికి ఒకే సారి రూ 4000 అందిస్తామని చెప్పి చేసి చూపించామని చెప్పారు. 200ఉన్న పించను పించను 1000 చేసిన ఘనత మా బాబుదే అన్నారు. అదే విదముగా 1000ని రూ 2000కు పెంచాని చెప్పారు. అయితే వారు 2000ఉన్న దానిని రూ 3000కు పెంచుతూ 5 సంవత్సరాలు గడిపారని చెప్పారు. మేము వచ్చిన వెంటనే ఒకే సారి రూ 4000అందించామని చెప్పారు. అలాగే అదే సమయంలో రూ 7000కూడా అందించామని చెప్పారు. నంద్యాలలో తెలుగు దేశం పార్టి కార్యకర్తలు అన్ని కార్యక్రమాలను దగ్గరుండి చేయిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో కమీషనరు శేషన్న, అసిస్టెంట్ కమీషనరు దాసు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు



కర్నూలు, జూలై 1, ప్రభాతవార్త ప్రతినిధి:

కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆయా కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో , విద్యార్థినులపై జరిగే అసభ్య ప్రవర్తనలను పూర్తిగా నియంత్రించా లనే సంకల్పంతో వివిధ పాఠశాలలు, కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటి వరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 17,467 మంది ని జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్లలలో పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి కృతజ్ఞతలు తెలిపిన వైకాపా నాయకులు

**వెల్దుర్తి, జూలై 1, ప్రభాతవార్త** : ఏపీ మాజీ సిఎం, వైకాపా అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి వెల్దుర్తి మండల వైకాపా నాయకులు మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు జిల్లా బూత్ కమిటిలో జిల్లా సెక్రటరీ గా చెర్లకొత్తూరుకు చెందిన వి. చంద్రశేఖర్ చౌదరిని నియమించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా ఐటీ విభాగం ఎగ్జికూటివ్ మెంబెర్ పి. చక్రపాణిరెడ్డి నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ చౌదరి తో పాటు, వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పూలబొకే అందించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైకాపా నాయకులు, కార్యకర్తలకు ఆమె సూచించారు. వైకాపా నాయకులు, కార్యకర్తలకు వైస్సార్సీపీ అండగా ఉంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు సంజీవరెడ్డి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ కంట్రీబ్యూటర్లు కావలెను

జర్నలిజం పట్ల ఆసక్తి కలిగి ఇంటర్మీడియట్ కనీస విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి క్రింది ప్రాంతాల్లో న్యూస్ కంట్రీబ్యూటర్లు (విలేకరులు) గా పని చేయుటకు దరఖాస్తులు కోరడమైనది.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన ప్రాంతాలు

- కల్లూరు
- కలెక్టరేట్
- కర్నూలు రూరల్
- జిల్లా పరిషత్
- సి క్యాంపు
- ఓర్వకల్

ఆసక్తి గలవారు మా కార్యాలయంలో ఈనెల 5 వ తేదీ శనివారం జరిగే ఇంటర్వ్యూకు హాజరు కాగలరు

పూర్తి వివరములకు సంప్రదించాల్సిన నెం : 9848387561

Birla Compound, ICON Shope Complex Shop No : 7,Kurnool - 518002